# తాబేలు - కుందేలు



ఒక అడవిలో ఒక కుందేలు, అక్కడే చెఱువులో ఒక తాబేలు నివసిస్తూ ఉండేవి. కుందేలుకి ఏమో తనని పరుగుపందెంలో ఎవరూ ఓడించలేరు అని బాగా గర్వం అన్న మాట. అలా ఒకరోజు ప్రగల్భాలు పలుకుతూ తాబేలుతో " నాతో పందెం కాయి, గెలుపు ఎవరికి లభిస్తుందో చూద్దాం" అని తాబేలుని ఉసిగొల్పింది.

తాబేలు ఏమో సరే అని ఒప్పుకుంది. ఇక పందెం ప్రారంభమయ్యింది. కుందేలు ఏమో గబ గబా గంతులు వేస్తూ ముందుకు పరిగెత్తింది. తాబేలేమో పాపం నెమ్మదిగా నడుస్తూ వస్తోంది. కుందేలు కొంచెం దూరం పోయాక, వెనక్కి తిరిగి చూస్తే తాబేలు కనపడలేదు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సరే ఈ తాబేలు నన్ను ఎప్పుడు ఓడించాలి అనుకుంటూ , పక్కనే ఉన్న పొదల మాటున కొంతసేపు నిద్ర పోయింది.

ఇంతలో పట్టుదల కలిగిన మన తాబేలు పందెంలో ఎలాగయినా నెగ్గాలి అనుకుంటూ, నడుచుకుంటూ వస్తూ నిద్ర పోతున్నా కుందేలుని చూసి కొంచెం వేగం పెంచి గమ్యస్థానానికి చేరుకుంది.

కొంచెం సేపు అయ్యాక, మన కుందేలుకి మెళకువ వచ్చింది. లేచి చూస్తే తాబేలు కనపడలేదు. హయ్యో ..ఈ తాబేలు ఇంకా ఎక్కడో వెనకాల ఉండి ఉంటుంది. నేను పోయి పందెం గెలుస్తా ఇక అని మళ్ళీ పరుగులు ప్రారంభించింది.

గమ్యస్థానానికి చేరిన కుందేలుకి, అప్పటికే అక్కడ ఉన్న తాబేలుని చూసి గర్వభంగం అయ్యిందన్న మాట.

## మరి ఇందులో నీతి ఏమిటి పిల్లలూ ?

## ప్రగల్భాలు పలికే వారు ఎప్పుడూ కార్యాన్ని సాధించలేరు అని. కాబట్టి ఎప్పుడూ గర్వాన్ని పెంచుకోకూడదు.

**Keywords: Tabelu Kundelu Katha, Telugu lO china pillala kathalu, Neeti Kathalu**

**www.maganti.org**
**Vamsi M Maganti**
**contact@maganti.org**



PDF created with pdfFactory trial version www.pdffactory.com